# విద్యార్థుల కోసం వేసవి శిక్షణా శిబిరం





## విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎంఈఓ బాలరాజ్

**కౌడిపల్లి మే 02 సిరి న్యూస్**

వేసవి సెలవులను పురస్కరించుకొని విద్యార్థుల కోసం 15 రోజుల సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి బాలరాజ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని ఎమ్మార్సీ భవనంలో ఎం ఈ ఓ బాలరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు వేసవి సెలవుల్లో ఉన్న విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంపు మండల కేంద్రమైన కౌడిపల్లి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈనెల 3 వ తేదీ నుండి 17వ తేదీ వరకు 15 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం ఏడు గంటల నుండి 10 గంటల వరకు ఈ ప్రత్యేక తరగతులు జరుగుతాయి అన్నారు. ఐదవ తరగతి విద్యార్థుల నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ క్యాంపుకు అర్హులని అన్నారు. ఈ క్యాంపులో విద్యార్థులకు వల్ల అభిరుచి అనుగుణంగా డ్రాయింగ్, గేమ్స్ ,యోగ, కంప్యూటర్,డ్యాన్స్, తరగతులు నిర్వహిస్తామన్నారు. వేసవి సెలవుల్లో ఉన్న విద్యార్థులు సెల్ ఫోన్ లకు టీవీలకు దూరంగా ఉంటూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీయడమే ఈ ప్రోగ్రామ్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఎంఈఓ తెలిపారు. క్యాంపుకు వచ్చే విద్యార్థులకు స్నాక్స్ అందిస్తామన్నారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఇన్స్ట్రక్చర్స్ సత్యం ,యాదగిరి ,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**నర్సాపూర్ మే 2 (సిరి న్యూస్)**



నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ లో కులగణన, జనగణనకు ఆమోదం తెలపడం పట్ల నరేంద్ర మోడీ చిత్రపటానికి మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రోజు దేశంలో కుల గణన చేపట్టాలని చిత్తశుద్ధి లేదు దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు అన్యాయం చేయడం, బీసీల హక్కులను కాల రాయడం బీసీల అణిచివేయడం బీసీల రిజర్వేషన్ లు చేయకపోవడం కాంగ్రెస్ చరిత్రలో నిలిచింది అని రేవంత్ రెడ్డి సర్కార్ లో కెబినెట్ లో బిసిలకు తక్కువగా ఇచ్చారని అదే నరేంద్ర మోడీ కేబినెట్లో బీసీలకు ఎక్కువ మంత్రి పదవులు ఇచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్, నారాయణ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు రామ్ రెడ్డి, సంఘసాని రాజు, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ ,సీనియర్ నాయకులు నాగేష్ గౌడ్, దిగంబర్ ముదిరాజ్, నర్సాపూర్ మండల్ బీజేవైఎం అధ్యక్షులు రాజేష్, నర్సాపూర్ మండల్ ఉపాధ్యక్షులు బాల రాజు, బూత్ అధ్యక్షులు సంగమేశ్వర్, నాగరాజు, బిజెపి నాయకులు మహేందర్, పోతురాజు, అనిల్, మల్లేష్, జలంధర్, సురేష్, బబ్బురి కృష్ణ దుర్గాప్రసాద్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

**రామాయంపేట, మే 2 (సిరి న్యూస్)**



రామాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కేంద్ర క్యాబినెట్ తీసుకున్న కులగణన నిర్ణయం పట్ల మెదక్ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో జనగణనతో పాటు కులగణన చేయడం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం స్వాగతిస్తున్నామని తెలిపారు. దేశంలో అన్ని వర్గాల వారికి కుల ప్రతిపాదన చేయడం చాలా హర్షించదగ్గ విషయమని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం 60 ఏళ్ల పాలనలో ఏనాడు దేశంలో ఏ విధమైన కులగణన చేపట్టలేదని,బడుగు బలహీన వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ వారికి ఈ రోజు నిజమైన సంక్షేమ ఫలాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమైన శ్రీనివాస్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్, జిల్లా నాయకులు వెలుముల రమేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు భాసం అనిల్ మర్కు వెంకటేశం, సంతోష్ కుమార్,భరత్,అరుణ్ కుమార్, భూత్ అధ్యక్షులు లక్ష్మణ్,బాలరాజ్ శేఖర్,యేసురెడ్డి, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

# సగం కాలిన యువకుడి మృతదేహం గుర్తింపు

**గజ్వేల్, మే 2 సిరి న్యూస్:**

బస్వాపూర్ శివారులో ఓ యువకుడిని హత్య చేశారు. ఆనవాళ్లు లేకుండా ఉండటానికి మృతదేహాన్ని పెట్రోలు పోసి నిప్పంటించి కాల్చారు. ఈ ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. మృతుడు ఎవరో తెలియరాలేదు. గజ్వేల్ గ్రామీణ సీఐ మహేందర్‌రెడ్డి, ములుగు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాలు.. బస్వాపూర్–దాసర్లపల్లి మధ్య ఉన్న కల్వర్టు వద్ద మృతదేహాన్ని కాల్చిన ఆనవాళ్లను గుర్తించారు. యువకుడిని ఎక్కడో హత్య చేసి ఇక్కడ కాల్చినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. కాలకుండా మిగిలిన శరీరభాగాల్లో ఛాతీపై 'స్టిల్ ఎండ్ మై లైఫ్ ఎంఎస్' అని.. ఎడమ చేతిపై జ్యోతి అని టాటూలు ఉన్నాయి. ఎవరికైనా మృతుడి వివరాలు తెలిస్తే సీఐ, ఎస్ఐ 87126 67336, 94405 52391 ఫోన్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా శిక్షణ..

**రామయంపేట, మే 2 (సిరి న్యూస్)**



రాష్ట్ర వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయం, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోసహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు వ్యవసాయ సంబంధ వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది ఇందులో భాగంగా ఈనెల 5వ తేదీ నుండి ఆరువారాలపాటు జరిగేటువంటి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం, రైతులకు ప్రత్యేకమైన గుర్తింపు నంబర్‌ను అందజేసేటువంటి రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వ హిం చారు. ఈ కార్యక్రమం రామయంపేట రైతు వేదిక నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలో గల నిజాంపేట్, నార్సింగి ,రామయంపేట్ , చేగుంట మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొనడం జరిగింది.

# కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బీమా చెక్కు అందజేత

**నార్సింగి, మే 2 సిరి న్యూస్:**



రోడ్డు ప్రమాదంలో మరణించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భార్య కు పార్టీ సభ్యత్వ బీమా చెక్కును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం అందజేశారు. గత కొద్ది కాలం క్రితం మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పైతరి అంజయ్య రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతుడి భార్య శాంతమ్మ కు ఎమ్మెల్యే రెండు లక్షల పార్టీ సభ్యత్వ బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అంజయ్య మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. అంజయ్య మరణించినా పార్టీ ఆయన కుటుంబానికి అండగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ఎల్లప్పుడూ తోడుంటుందని అన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షం లో ఉన్న ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా నిలిచే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, పార్టీ పెద్ద తాండా అధ్యక్షుడు భాషా నాయక్ పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

**నార్సింగి,మే 2 సిరి న్యూస్:**

ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి గంగా బాయి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణా శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించిన సందర్భంగా గంగా బాయి మాట్లాడుతూ సమగ్ర శిక్షఅభియాన్, డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా నిర్వహించే ఈశిబిరాన్ని మండలం లోని అన్ని గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మే 1 నుంచి 15 వరకు నిర్వహించే శిబిరంలో 6 నుంచి 9 వ తరగతి విద్యార్థులకు ఉద యం 8 నుంచి 11 గం వరకు కంప్యూటర్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, ఎడ్యుకేషన్, ఇండోర్ గేమ్స్, యోగా, మెడిటేషన్ పై శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శర్మ, స్వామి, శశికళ, సాయి, నవీన, బాల గౌడ్, దావూద్, సుస్మిత పాల్గొన్నారు.